


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
నవంబరు 26, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## మహానగర విస్తరణకు కీలక అడుగు

**27 పురపాలికల విలీనం ఆమోదం**

**పట్టణ సేవలలో ఏకీకరణ దిశగా ప్రభుత్వం**

**జీహెచ్ఎంసీలో భూగర్భ విద్యుత్ వ్యవస్థకు భారీ నిధులు**

**సౌర-పంప్డ్ విద్యుత్ కొనుగోళ్లకు పచ్చజెండా**

**సర్కారీ కనెక్షన్ల కోసం ప్రత్యేక విద్యుత్ సంస్థ**

**పంప్డ్ విద్యుత్ కేంద్రాలకు భారీ అనుమతులు**

**కొత్త విద్యా-క్రీడా సంస్థలకు భూకేటాయింపులు**

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాదును దేశంలోనే అతిపెద్ద మహానగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం భారీ నిర్ణయం తీసుకుంది. శివారు ప్రాంతాల్లోని 27 పురపాలికలు, కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కలపాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విలీనంతో నగర విస్తీర్ణం 625 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 1,983 చదరపు కిలోమీటర్లకు పెరగనుండగా, జనాభా 1.45 కోట్ల నుంచి 1.69 కోట్లకు పెరుగనుంది. ఈ విలీనం ద్వారా పన్నులు, మౌలిక సదుపాయాలు, పట్టణ పరిపాలనలో ఏకరీతి విధానం అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. విలీనం అనంతరం గ్రేటర్‌ను ఎన్ని మున్సిపల్ సంస్థలుగా

## పంచాయతీ ఎన్నికల్లో బీసీలకే పైచేయి ఇవ్వాలి: సీఎం సంకేతం

**60 శాతం వరకు స్థానాలు బీసీ వర్గాలకు కేటాయించే యోచన**

**జనరల్ సీట్లపైనా వెనుకబడిన వర్గాలకే ప్రాధాన్యం**

**ఎంపీటీసీ-జడ్పీటీసీ ఎన్నికలు హైకోర్టు తీర్పు తర్వాతే**

**రామగుండం-పాల్వంచ విద్యుత్ ప్రాజెక్టులు ఎన్టీపీసీకే అప్పగించే అవకాశాలు**




హైదరాబాద్, నవంబరు 25: రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని, మొత్తం సీట్లలో 60 శాతం వరకు బీసీలకే ఇవ్వాలి అన్న అభిప్రాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించినట్టు సమాచారం. పంచాయతీ ఎన్నికలు అధికారికంగా పార్టీల గుర్తులు లేకుండా జరిగేవైనా, ప్రాంతాల్లో పోటీ చేయబోయే బీసీ సమూహానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆయన సహచర మంత్రులకు సూచించినట్లు తెలుస్తోంది. మంగళవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై విశ్లేషణాత్మకంగా చర్చ జరిగినట్టు తెలిసింది. అధికారికంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావించినా, ఆ నిర్ణయం న్యాయ ప్రక్రియలోనే నిలిచిపోయిందని మంత్రులు వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో, పార్టీగా బీసీ వర్గాలకు ఎక్కువ స్థానాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. కొంతమంది మంత్రులు ఎన్నికలకు సమయం ఎక్కువగ్నాంటే మంచిదని అభిప్రాయం వెలిబుచ్చగా, కోర్టు వ్యవహారాలు, కేంద్ర నిధుల కోత, పరిపాలనా సమస్యలు దృష్ట్యా ఈ సమయంలోనే ఎన్నికలు అవసరమని ఇతర మంత్రులు వివరించినట్లు తెలిసింది.

**ఎంపీటీసీ-జడ్పీటీసీ ఎన్నికలు తరువాత**

మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికల విషయానికి వస్తే హైకోర్టు తీర్పు వచ్చే వరకు ఆ ఎన్నికలు వాయిదా వేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్టు సమాచారం.

**విద్యుత్ ప్లాంట్ల బాధ్యత ఎన్టీపీసీకే?**

రామగుండం, పాల్వంచ ప్రాంతాల్లో జెన్‌కోకు చెందిన మూతబడిన థర్మల్ ప్రాజెక్టుల పునరుద్ధరణపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. తక్కువ వ్యయంతో ప్లాంట్లను నిర్మించి, తక్కువ ధరకు విద్యుత్తు సరఫరా చేయగల సంస్థకే బాధ్యతలు అప్పగించాలి అన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ క్రమంలో కేంద్ర సంస్థ అయిన ఎన్టీపీసీకే ప్రాధాన్యం ఇవ్వాలని పలు మంత్రులు సూచించినట్లు, ముఖ్యంగా రామగుండం, పాల్వంచ ప్రాజెక్టులను ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్వహించాలని మంత్రి తుమ్మల అభ్యర్థించినట్లు సమాచారం. ఇది కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.





## ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు పోయాయి

**అయోధ్య శ్రీరామ్‌లల్లా ఆలయంలో ధ్వజారోహణం**

**శిఖరంపై కాషాయ జెండా ఆవిష్కరించిన మోడీ**

**ఎన్నో ఏళ్ల సంకల్పం నెరవేరిందన్న మోడీ**

అయోధ్య రామమందిరంపై కాషాయ జెండాను ప్రధాని మోడీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ఎన్నో ఏళ్ల సంకల్పం ఈరోజు నెరవేరిందని తెలిపారు. ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు మానిపోయాయని చెప్పుకొచ్చారు. రామమందిర నిర్మాణం కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రతి భక్తుడికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఎప్పుడైనా సత్యమే గెలుస్తుందని.. నేడు నిలబెట్టిన ధర్మ ధ్వజము.. పేదరికం, బాధలు లేని సమాజాన్ని నిర్మించడానికి.. వివక్షతను వదిలించుకోవడానికి మనకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు. ఈ కాషాయ జెండా హిందూ నాగరికత పునరుజ్జీవనాన్ని సూచిస్తుందని.. అంతేకాకుండా సంవత్సరాల గాయం కూడా మానిపోతుందని పేర్కొన్నారు.

## డీసీసీ నియామకంపై నల్లగొండ కాంగ్రెస్‌లో రాజకీయ కలకలం

**పున్నా కైలాష్‌కు పదవి ఎలా? మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నలు**

**సీఎంకు ఫిర్యాదు లేఖ పంపిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**

**బీసీ వర్గాల అసంతృప్తితో పార్టీ అంతర్గతంగా ఉద్రిక్తత**





## కాంగ్రెస్ అంటేనే కుట్రలు, కూల్చివేతలు

**టెర్రరిస్టులకన్నా కాంగ్రెసోళ్లు దుర్మార్గులంటూ హరీశ్‌రావు ధ్వజం**

**మిడ్‌మానేరుపై ఇసుక మాఫియాపేల్చేసిన చెక్‌డ్యామ్ పరిశీలన**

**దీనివెనుక కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు ఉన్నారని ఆరోపణ**

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ అంటేనే కుట్రలు, కుతంత్రాలు, కూల్చివేతలని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా రాజ్యం ఏలుతోందని.. టెర్రరిస్టులకన్నా కాంగ్రెసోళ్లు దుర్మార్గులని దుయ్యబట్టారు. రైతులకు అవసరమైన చెక్‌డ్యాంలు, హైదరాబాద్‌లో హైడ్రా పేరిట పేదల ఇళ్లను కూల్చడం తప్ప కాంగ్రెస్‌కు కట్టడం తెలియదని ఎద్దేవా చేశారు.


## సైన్యంలో మతం ప్రబలదు

### సుప్రీంకోర్టు కఠిన హెచ్చరిక

**తోటి జవాన్ల భావాలకు విఘాతం అనిపిస్తే ఉపేక్ష ఉండదు**

**మతపరమైన కార్యక్రమాల్ని బహిష్కరించిన అధికారికి తొలగింపు చట్టబద్ధమే**

**అధికారి పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం ఖండన**



# నారాయణరెడ్డి నిర్మించిన అద్భుత నిర్మాణాల కళ సంపద -ఈ నేల మన సంస్థానం!

### కండ్ల ముందే కరిగిపోతున్న సంస్థాన్ కళ సంపద.. కాపాడుకోవడం ఎలా

### పంతులు పటేళ్లు ఏలిన, బహుజన ప్రతినిధులకు పట్టం కట్టిన అభివృద్ధికి నోచుకోని పురాతన కట్టడాల సంపద

**యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గొల్లూరి గణేష్ సాగర్**

సంస్థాన్ నారాయణపురం ఒక చరిత్ర కలిగిన గ్రామం, నారాయణరెడ్డి సారథ్యంలో ఏర్పాటు అయిన సంస్థాన్ నారాయణపురం గ్రామంలో విశాలమైన రోడ్లు, ఊరు చుట్టూ కందకాలు, జల నిలయం జానకమ్మ చెరువు, అద్భుతమైన విశ్రాంత నిలయం పలకనామ, అద్భుతమైన గిరి గిరి బంగ్లా, అద్దాలమేడ, శత్రువుల భారీ నుండి కాపాడుకునే మదర్ సావు గుట్ట, మైనార్టీల ప్రార్థనలకు ఏక్ మినార్, గ్రామ రక్షణకు గ్రామం చుట్టూ హనుమాన్ దేవాలయాలు, గ్రామం చుట్టూ ప్రహరి గోడ, గ్రామములోకి రావడానికి రక్షణ తొ కలిగే దిడ్డి దర్వాజలు,ఇంతటి చరిత్ర కలిగిన మన సంస్థాన్ నారాయణపూర్ నాటి నుంచి నేటి వరకు ప్రజాప్రతినిధులు గ్రామానికి ఎంతో చేశారు, కానీ ఊరికి అందమైన జ్ఞాపకాలు మన పురాతన కట్టడాలను, గ్రామ మొదటి సర్పంచ్ పల్లె లక్ష్మారెడ్డి నుంచి రామ శంకర్ పంతులు, దేశిడి నరేందర్ రెడ్డి, బద్దుల కృష్ణయ్య యాదవ్, మరెందరో నేటి సర్పంచ్ సికీల మెట్ల శ్రీహరి వరకు ఎంతోమంది గ్రామ సర్పంచులు గా గ్రామాన్ని పాలించిన కండ్ల ముందు కూలుతున్న పురాతన కట్టడాల సంపదాన్ని నిర్మించే దిశగా ఎవరు ముందడుగు వేయలేదు.







**మన గ్రామానికి రాష్ట్రస్థాయి నాయకుల సపోర్టు ఉన్న.! గ్రామ అభివృద్ధి సున్నా.!**

మన గ్రామానికి అండదండలుగా ఉన్న రాష్ట్ర నాయకులు నాటి ఎలిమినేటి మాధవరెడ్డి, మోత్కుపల్లి నరసింహులు, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, సురవరం సుధాకర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమా మాధవరెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కందుకూరు జానారెడ్డి, కర్నే ప్రభాకర్, గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా మంత్రులుగా, ఎంపీలుగా, రాజ్యసభ సభ్యులుగా ఎమ్మెల్సీలుగా ఉన్న మన నాయకులు మన గ్రామానికి వీరిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేదనేది ముమ్మాటికి నిజం.! అలా వినియోగించుకుంటే శిథిలావస్థకు చేరుకున్న మన గ్రామ పురాతన కట్టడాలను ఎప్పుడో పునర్నిర్మాణం చేపట్టేవారు అనేది నిజం

**శిథిలావస్థకు చేరుకున్న పురాతన కట్టడాలే కాదు... గ్రామ అభివృద్ధి కూడా అంతంత మాత్రమే!**

నేటికీ సంస్థాన్ నారాయణపురంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి కాలేదు, గ్రామంలో మంచినీటి సౌకర్యం పూర్తి స్థాయిలో అందుబాటులోకి రాలేదు.! వీధిలైట్ల సమస్య ఇంకా తీరలేదు.! పరిశుభ్రత పచ్చదనంలో గ్రామం అద్వానంగా తయారైంది.! యువతకు ఉద్యోగ అవకాశాలు లేవు.! యువతకు ఉపాధి లేదు.! వ్యాపారులకు వ్యాపారము కరువు.! చేతి పని వృత్తుల వారికి జీవన ఉపాధి కరువు.! ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేదల విద్యార్థులకు నాణ్యమైన విద్య కరువు.! గ్రామంలోని గ్రంథాలయం అభివృద్ధి లేదు.! గ్రామంలో హాస్పిటల్లో ప్రథమ చికిత్స తప్ప, డెలివరీ లకు అవకాశం లేదు.! ప్రమాదాల బారిన పడిన వారికి చిన్న చిన్న సర్జరీ అవకాశం లేదు.! రైతుకు నీటి సమస్యలు తీర్చే నాయకుడే లేడు.! వర్షాలు పడితేనే రైతుకు దిగుబడి.! ఇన్ని సమస్యలున్న ఈ గ్రామం ఎన్ని సంవత్సరాలుగా పంతులు, పటేళ్లు,లు బహుజన నాయకులు పరిపాలించిన గ్రామ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించలేక పోయారు అనేది నిజమే.! నేటి ఎన్నికల్లో మరో మారు మహిళా మనులు రాబోతున్న తరుణంలో ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో గెలిచి, గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారా..! గత పాలకుల మాదిరిగానే చేసే పని మర్చిపోతారా.! అనేది వేచి చూడాలి..!

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్**

# మాల్ వెంకటేశ్వర్ నగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల స్వయంకృషి

### బతుకు ఇచ్చిన తల్లికి ఎలా ప్రేమ ఇస్తామో... బుద్ధి ఇచ్చిన బడికి కూడా ఆ ప్రేమ చూపిద్దాం: పూర్వ విద్యార్థులు







**చింతపల్లి( మాల్ ) వార్త మిర్రర్ ప్రతినిధి**

మాల్ శ్రీ వెంకటేశ్వర నగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సౌకర్యాలు లేకపోవడంతో అటు విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న పూర్వ విద్యార్థులు మనం చదువుకున్న పాఠశాల అసౌకర్యాలపై పూర్వ విద్యార్థులు కలిసికట్టుగా పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి తో మాట్లాడడంతో పాటు పాఠశాల సమస్యలు తెలుసుకున్న పూర్వ విద్యార్థులు రాజేష్ సాగర్, లక్ష్మణ్ సాగర్, రామ్మోహన్, బాలరాజు, కరుణాకర్, గోవింద, రాజు, కృష్ణ గౌడ్, వెంకటయ్య గౌడ్ తదితర పూర్వ విద్యార్థులు తక్షణమే స్పందించి డోజర్ తెప్పించి పాఠశాల అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో చెత్తాచెదారం,పిచ్చి మొక్కలను తొలగించారు

**మనసుంటే జీవితానికి పునాది వేసిన అమ్మబడికి చేయూతనివ్వండి అది మీ కర్తవ్యం కాదు మీ గౌరవం కూడా**

పూర్వ విద్యార్థులు పాఠశాల పరిస్థితులను సోషల్ మీడియా ద్వారా పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని తెలపడంతో వెంకటేశ్వర నగర్ జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు కలిసి 32 సంవత్సరాల పూర్వ విద్యార్థులందరూ కలిసి మన పాఠశాలను మనమే కాపాడుకోవాలని నిర్ణయం తీసుకొని పాఠశాలకు వెళ్లి సమస్యలు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు, పాఠశాల మౌలిక వసతులు కల్పనకు పూర్వ విద్యార్థులు నడుంబిగించారు. క్లాస్ రూమ్ లో ఫ్యాన్లు మూత్రశాలలు తరగతి గదులకు పెయింటింగ్ పనులు ముమ్మరంగా ప్రారంభించారు పూర్వ విద్యార్థులు బోదాసు శ్రీనివాస్ శాంతినికేతన్ స్కూల్ మేనేజ్మెంట్, బోదాసు భాస్కర్ యూనియన్ బ్యాంక్ ఎంప్లాయ్ఎంప్లాయ్, బోదాసు రాజు దేవరకొండ ఎస్సై వారి కుటుంబ సభ్యుల సహకారంతో పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు ఊరికి వెళ్తే ఒక్కసారి చూసి రండి మీ అడుగులు ముద్రించిన ఆ ప్రాంగణం ఇంకా మీకోసం ఎదురు చూస్తుంది

**పూర్వ విద్యార్థుల సంకల్పంతో పాఠశాలలో పాఠశాల ప్రధాన సమస్యలు వాటి అవసరాలు త్వరలో నెరవేరుస్తామని హామీ**

1 సెక్యూరిటీ వాచ్మెన్ నియామకం సీసీ కెమెరాల ఏర్పాటు 2 బాలుర మూత్రశాలల నిర్మాణం 3 స్కూల్ బిల్డింగ్ పెయింటింగ్ 4 సరస్వతి దేవి గుడి పెయింటింగ్ 5 ప్రహరి గోడకు ఫెన్సింగ్ ఏర్పాటు 6 సంపు నుండి బాలికల మూత్రశాలలకు వాటర్ కలెక్షన్ 7 గోడలపై జాతీయ నాయకుల చిత్రపటాలు 8 కంప్యూటర్ ల్యాబ్ అభివృద్ధి 9 సైన్స్ ల్యాబ్ స్థాపన 10 ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు 11 విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం అవుట్డోర్ జిమ్ 12 మీ సూచనల మేరకు ఇంకా చేయవలసిన పనులు ఉంటే వాటిని కూడా అమలు చేయడానికి ఏరో విద్యార్థులు సిద్ధంగా ఉన్నామని తెలిపారు





## పలువురు సినీ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎండి రహీం షరీఫ్

### రాచకొండ ప్రాంతాన్ని సినిమా షూటింగ్ లకు వాడుకొని మా ప్రాంత యువతకు ఉపాధి కల్పించాలి

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో ప్రముఖ సినీ మ్యూజిక్ డైరెక్టర్ తమన్నా, ప్రముఖ దర్శకులు బోయపాటి శ్రీను, విప్లవ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలసిన మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్, సిని ప్రముఖులతో మాట్లాడుతూ హైదరాబాదుకు కూత వేటు దూరంలో ఉన్న రాచకొండ ప్రాంతాన్ని సినిమా షూటింగ్ ల కు వాడుకోవాలని తెలిపారు, ఎత్తైన కొండలు, పారే సెలయేరులు, పురాతన ఆలయాలు, అద్భుత లొకేషన్ లో మా రాచకొండలో ఉన్నాయని వాటిని సినిమా షూటింగ్ లా కు వాడుకొని మా ప్రాంత యువతకు జూనియర్ ఆర్టిస్టులుగా అవకాశం కల్పించాలని కోరానని తెలిపారు ఎండి రహీమ్ షరీఫ్



## సైన్యంలో మతం ప్రబలదుసుప్రీంకోర్టు కఠిన హెచ్చరిక

న్యూఢిల్లీ: దేశ రక్షణ బాధ్యతలు నిర్వహించే సైన్యంలో వ్యక్తిగత మత భావాల పేరుతో విధులు తప్పించుకునే అవకాశమేదీ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రెజిమెంట్ నిర్వహించే మతపరమైన కార్యక్రమాలకు హాజరు కాకుండా, "నా విశ్వాసం వేరు, ఆ కార్యక్రమంలో పాల్గొనను" అని మొండిగా నిలిచిన క్రైస్తవ ఆర్మీ అధికారిపై తీసుకున్న చర్యను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల బాగ్చిలతో కూడిన ధర్మాసనం కఠిన వ్యాఖ్యలు చేస్తూ, "సైన్యం అనేది లౌకికత్వానికి ప్రతీక. అక్కడ వ్యక్తిగత మత గర్వం ప్రదర్శించే స్వేచ్ఛ లేదు. తోటి సైనికుల మనోభావాలను గౌరవించడం ప్రతి అధికారిని బంధించే బాధ్యత. ఇలాంటి వ్యక్తులను ఒక్క నిమిషం కూడా సహించకూడదు" అని ఘాటుగా తెలిపింది. సైన్యంలో క్రమశిక్షణ అత్యున్నత ప్రాధాన్యం. దళంలోని ఐకమత్యం, పరస్పర గౌరవం ముఖ్యమైనవి. ఈ నేపథ్యంలో మతపరమైన పరేడ్‌లకు నిరాకరించిన ఆఫీసర్ శామ్యూల్ కమలేషన్ చర్యను లిలి"సాదాసీదా తప్పు కాదు, తీవ్రమైన క్రమశిక్షణా ల???నం"లిలిగా కోర్టు అభివర్ణించింది. పిటిషనర్ తరపు న్యాయవాది, "ఈ నిర్ణయం తప్పుడు సందేశం ఇస్తుంది" అని వాదించగా, సీజేఐ వెంటనే స్పందిస్తూ, "అది కాదు%ొ% ఇటువంటి వ్యవహారాలకు గట్టి గుణపాఠమవ్వాలి. సైన్యంలో క్రమశిక్షణకు రాజీ లేదు" అని స్పష్టం చేశారు.

**హైకోర్టు తీర్పుకు మరింత బలం**

రెజిమెంట్ పరేడ్‌లలో పాల్గొనకపోవడం చట్టబద్ధ క్రమశిక్షణా నియమాలకు వ్యతిరేకమని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు సమర్థించింది. అధికారులు తీసుకున్న డిస్మిస్ చర్యపై అధికారిని మళ్లీ సేవలోకి తీసుకోవాలనే పిటిషన్‌ను పూర్తిగా కొట్టివేసింది.

## భువనగిరి ఎంపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన భూక్య సంతోష్ నాయక్

### మారుమూల తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని వినతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతివేది : యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని తన నివాసంలో కలిసినా లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, జిల్లాలోని పలు సమస్యల గురించి వివరించడం జరిగింది, మారుమూల తండాలు, పల్లెల్లో రోడ్డు, రవాణా సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి మరియు ఆదివాసుల మధ్య జరుగుతున్న వివాదాన్ని ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే ఇది వర్గాల మధ్య చర్చలు జరిపి శాంతియుత వాతావరణంలో అన్ని సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది, దానికి ఎంపీ గారు తప్పకుండా త్వరలో భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని సమస్యలకు పరిష్కారం దిశగా ముందుకు వెళ్దామని, కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్క సమస్యని పరిష్కారం చేసుకుంటూ వస్తుందని తప్పకుండా ని వర్గాల ప్రజలకు న్యాయం చేకలుస్తామని తెలియజేశారు,

## గీతన్నల రణభేరిని విజయవంతం చేద్దాం.. వేలాదిగా తరలి రండి.!

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి

సూర్యాపేట జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో నవంబర్ 28 న కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే గీతన్నల రణభేరి సభ విజయ వంతం చేద్దాం మధ్యాహ్నం 2 గంటలకు సూర్యా పేట బస్టాండ్ నుంచి మహా ప్రదర్శన, సాయంత్రం గీతన్నల రణభేరి బహిరంగ సభను గీతా కార్మికులు, గౌడ సంఘం నాయకులు, గౌడ యువజన సంఘం నాయ కులు, గౌడ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని గీతన్నల రణభేరి సభను విజయవంతం చేయాలని తెలిపారు, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్,



## హనుమాన్ ఇరుముడి మహోత్సవం

### - ధర్మమే జీవితం-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### - సత్యానుసరణే ధర్మం- దశరథ్ నాయక్

కల్వకుర్తి నవంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మద్దిమడుగు జయరాం స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్హెచ్‌పిహెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..శ్రీరామచంద్రుడి ఆజ్ఞాకారి, శక్తివంతుడైన భక్త శిరోమణి హనుమంతుడిని స్మరించుకోవడం మనుష్యుడిని ధర్మమార్గంలో నడిపిస్తుందని అన్నారు. హనుమాన్ మాల ధరించడం కేవలం ఆచారమే కాక, భక్తి-నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు. హనుమంతుడికి శ్రీరాముడే ఒక్క ధ్యాసగా ఉన్నట్లే, మాల వేసిన ప్రతి భక్తుడూ పరమ భక్తి భావంతో నడుచుకోవాలని సూచించారు.మండల ప్రజలు ప్రతిరోజూ భక్తి, సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరయ్య, మాజీ ఎంపిటిసి మంజుల, చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, నాయకులు కృష్ణయ్య, శ్రీనివాస్, రాజా గోపాల్, కళ్యాణ్, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా నుంచి యువతకు జాతీయ గౌరవం'యూనిటీ మార్చ్' కోసం రాజు శెట్టి కురుమ, అవినాష్ రెడ్డి ఎంపిక.....





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : యువజన శక్తి, జాతీయ ఏకతను ప్రతిబింబించే ప్రతిష్ఠాత్మక 'యూనిటీ మార్చ్'కు రంగారెడ్డి జిల్లా నుంచి రాజు శెట్టి కురుమా మరియు అవినాష్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. దేశం యొక్క గొప్ప సంస్కృతి, సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తూ "యూనిటీ ఇన్ డైవర్సిటీ %-% ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" సందేశంతో ఈ యాత్ర చేపట్టబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక మార్చ్ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో జరుగనుంది. ఈ యాత్రకు మరింత ప్రతిష్టను తీసుకురావడానికి, పాల్గొనబోయే యువతతో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా భాగస్వామ్యం కానున్నారు. దీనివల్ల దేశ వ్యాప్తంగా యువతకు ఇది అరుదైన, జీవితాంతం గుర్తుండిపోయే అవకాశం అవుతుంది. రంగారెడ్డి జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ ఎంపికైన రాజు శెట్టి కురుమ మరియు అవినాష్ రెడ్డి, ఈ అవకాశంపై ఆనందం వ్యక్తం చేస్తూ, జాతీయ ఏకత సందేశాన్ని ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు.



## బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్

### - వాగ్దానాలు పెద్దవి చర్యలు చిన్నవి

### - రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ

కల్వకుర్తి, నవంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి, కామరెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తమ వాగ్దానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం చేసి కూడా, బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి, ఇప్పుడు బీసీలను రాజకీయంగా అణగదొక్కే ఉద్దేశంతో కొత్త జీవోను తీసుకొచ్చిందని ఆయన మండిపడ్డారు.సమావేశంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో 46 ద్వారా బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన ప్రభుత్వ పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...






శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి లో నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన కొండాపూర్ అబ్కారీ (ఎక్సైజ్ మరియు (ప్రోహిబిషన్) పోలీస్ స్టేషన్ ను తెలంగాణ ప్రభుత్వ పీఏసీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఎక్సైజ్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం 14 కొత్త పోలీస్ స్టేషన్లను మంజూరు చేసిందని తెలిపారు. వీటిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 9 పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మల్కాజ్గిరి సర్కిల్ కాప్రా, ఘట్కేసర్, అల్వాల్, ఉప్పల్ (నాచారం), మేడ్చల్ సర్కిల్ పరిధిలో కొంపల్లి (కుత్బుల్లాపూర్), కూకట్ పల్లి (బాలనగర్), అలాగే సరూర్నగర్ సర్కిల్ లో మీర్పేట్, పెద్ద అంబర్పేట్, అలాగే శంషాబాద్ సర్కిల్ లో గండిపేట్, కొండాపూర్ లలో కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ చేస్తోందన్నారురహిత తెలంగాణను సాధించుకుందామని, వీటి నియంత్రించేందుకు వీటి ముఠాలను సమూలంగా నిర్మూలించేందుకు ఎక్సైజ్ వ్యవస్థ మరింత బలోపేతం ఎంతో అవసరం అన్నారు. మద్యం అక్రమ రవాణా, కల్తీ నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. గంజాయి డ్రగ్స్ తదితర వాటి నివారణ కోసం సాయి శక్తుల కృషి శంకు ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేయాలి. కొత్తగా మంజూరైన ఆఖరి స్టేషన్ల భవనాల కోసం స్థలాలు, భవన నిర్మాణం కోసం నిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి ని సంప్రదించి మంజూరు చేయిస్తామన్నారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలు డ్రగ్స్ కు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపి ఈవో శంషాబాద్ శ్రీనివాస్ రెడ్డి, ఏపీఈ ఎస్ శేర్లింగంపల్లి ఎస్ హెచ్ ఓ సురేష్ గౌడ్, ఎస్సైలు కిరణ్ కుమార్, మోహన్ తో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అండగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యం

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శివాజీ రెడ్డి గార్డెన్స్ లో రాయికల్ మండలానికి చెందిన 142 మంది ఆడబిడ్డలకు, రాయికల్ పట్టణానికి చెందిన 35 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసి, 25 మందికి మంజూరైన 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులని,11 మందికి మంజూరైన 2 లక్షల 65 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ మండలం లో మొత్తం 910 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటం జరిగింది. నేడు 142 మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రొసీడింగ్ పత్రాలను ఇవ్వడం ఆనందదాయకం గా ఉంది. 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం ఇస్తుంది. మొదటగా స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్నాం. రాష్ట్రంలోనే జగిత్యాల నియోజకవర్గానికి అత్యధిక పల్లె దవాఖానలు మంజూరు. రాష్ట్రంలో విద్య వైద్యానికి మహిళా సంక్షేమనికి పెద్ద పీట. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అండగా ఉంటే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, పాక్స్ చైర్మన్ లు ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, గంద్ర రమాదేవి అచ్యుత రావు, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, రవీందర్ రెడ్డి, సురేందర్ నాయక్, ఎంపీవో సుష్మ, ఏఈ ప్రసాద్, జోగినిపెల్లి తిరుపతి గౌడ్, సిరిపురం సత్తయ్య, జనా గోపి, ఆడెపు హరికృష్ణ, కట్ట గంగారాం, రాయికల్ పట్టణ, మండల, గ్రామ వార్డు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 25

తేదీ 25/11/2025 రోజున జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) యందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాయికల్ మండల శాఖ నూతన అధ్యక్షునిగా గుర్రం సత్యనారాయణ గౌడ్ మరియు ప్రధాన కార్యదర్శిగా పుర్రె రమేష్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి చెరుకు మహేశ్వర్ శర్మ, భీమనాతి లక్ష్మయ్య, ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బట్టు కిరణ్, వేముల మధు, కొండూరి రజినీకాంత్, జయ దేవ వర్మ, జితేందర్ రెడ్డి, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి రావలసిన 5 డిఎ లు, పి ఆర్ సి ని ప్రభుత్వం త్వరగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## పేదల పాలిటి వరం సీఎంరి లీఫ్ ఫండ్

### ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ బావోజు సిద్దేశ్వర చారి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలపాలిటీ వరమని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మీర్పేట్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ బావోజు సిద్దేశ్వర చారి అన్నారు. మాజీ శాసనసభ్యులు కాంటెస్ట్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నాడు మీర్పేట్ చెందిన తల్లోజు బ్రహ్మాచారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 60 వేల రూపాయల చెక్కును సిద్ధేశ్వర చారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాట్నే పద్మశ్రీ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ ఆలే శ్రీనివాస్ కాంటెస్ట్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ కుతాడి సుధాకర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, శ్యామ్, వినోద్,రమేష్,శ్రీకాంత్,శివానంద, రాము, వెంకటేష్,శివ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలు చిన్నతనం నుండి క్రీడలలో రాణించాలి: మాజీ మేయర్ పారిజాత

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనీ బడంగ్ పేట్ సిరిపురం యాదయ్య క్రీడా ప్రాంగణంలో మధుకర్ రెడ్డి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 40 స్కూళ్ల నుండి ఎంపిక చేసిన విద్యార్థులకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి క్రీడలలో రాణించాలని మానసికంగా శారీరకంగా చురుకుగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ సీఐ శంకర్ నాయక్, ఎస్ ఐ సారంగపాణి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బొల్లపల్లి కుమార్, సూర్ణగంటి విజయ్, మధుకర్, మాధవి, సిబ్బంది నార్య, శంకర్, ఉపేందర్. పాల్గొన్నారు



## చీరెల పంపిణీలో ఇందిరమ్మ కమిటీలు పాల్గొనాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని గడపగడపకు చేర్చాలి

### ఆడపడుచుల అభ్యున్నతి కోసం ప్రజాపాలన: కిచ్చెన్నగారు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 :

ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీలు, గ్రామ కమిటీలు పాల్గొనాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీ ఆడపడుచుకు సారె పెడుతున్నామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి %-% ఉన్నతికి దోహదపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ సేనపై ఉందని లక్ష్మారెడ్డి తెలిపారు.మహిళా స్వయం సహాయ బృందాలకు ఇవాళ వడ్డీ లేని రూ.304 కోట్ల రుణాలను అందిస్తున్నామని ఆడపడుచుల అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తొలివిడతలో నాణ్యమైన చీరెలను కోటిమంది ఆడబిడ్డలకు అందిస్తామని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్ ఆర్టీసీ బస్సు ప్రయాణం, సోలార్ ప్లాంట్లు, బస్సుల కొనుగోళ్లు, సన్నబియ్యం అందిస్తున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు



## ప్రజాపోరాటాలలో భూపాల్ రెడ్డి సేవలు మరువలేనివి..

### - ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25చౌటుప్పల్ మాజీ సర్పంచ్, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి,ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.చౌటుప్పల్ లో చింతల భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన కలిసి పరామర్శించారు,ఈ సందర్భంగా చింతల భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి జోహర్లు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రాంతంలో ఓ గొప్ప వామపక్ష నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, భూపాల్ రెడ్డి పోరాటం ఎంతోమంది ఈ ప్రాంతంలో స్ఫూర్తినిచ్చిందని, రైతాంగానికి పిలాయిపల్లి కాల్వ ద్వారా సాగునీరు కోసం అనేక దఫాలుగా ఉద్యమాన్ని నిర్వహించి సాగునీరు సాధించడంలో భూపాల్ రెడ్డి క్రియాశీలకమైన పాత్ర వహించారని అన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను పరిష్కారం చూపడంలో ముందుచూపుతో వ్యవహరించే వారని,చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ చౌటుప్పల్ ప్రాంతంలో అగ్రశ్రేణి నాయకుడు ఎదగడం జరిగిందని ఆయన అడుగుజాడల్లో అనేక మంది యువత పార్టీలోకి వచ్చారని, భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్షలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్గు కృష్ణారెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, బండారు నరసింహ,ఎండి పాషా,గోశిక కరుణాకర్, కొండూరు వెంకటేష్, దండ అరుణ్,ఉడుత రామలింగం,రొండి నరసింహ,టంగుటూరు రాములు,బద్దుల సుధాకర్,బోయ మంకులు, దాసరి కృష్ణ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు..



## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం

### నిర్వహించిన - వదనం శేఖర్- రజిని దంపతులు ప్రసాదజి

సస్థాన్ నారాయణపూర ,నవంబర్ 25( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా స%శీ%స్థాన్ నారాయణపూర కేంద్రం లో హరి హరి పుత్ర అయ్యప్ప దేవాలయం లో, గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, అయ్యప్ప స్వామి పూజనిర్వహించినారు తదుపరి అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమము నిర్వహించిన వదనం శేఖర్- రజిని దంపతులు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ స్వాములు, అన్న సంతర్పణ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో మోసం చేసిన ప్రభుత్వాలు

### - మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



కల్వకుర్తి నవంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. తీరా కొండనాలుకకు మందేసి, ఉన్న నాలుకను ఊడగొట్టిన చందంగా బీసీ రిజర్వేషన్ల పరిస్థితి ఉందని అన్నారు. కల్వకుర్తిలో మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నిట్టనిల వున మోసం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య దుయ్యబట్టారు. జీవో నెంబర్ 9 ద్వారా బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి, జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బీసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ, 13 శాతానికి కుదించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగమైన బీసీలను ఆ నగదొక్కే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శణం ఈ రిజర్వేషన్లు అని ఆయన అన్నారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వానికి పలు ప్రశ్నలను సందించారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిపేస్టోను ఎందుకు అమలు పర్చలేదని, చట్ట బద్ధత కల్పించ కుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని, పార్లమెంట్లో 42 శాతం బీసీబిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదని, రాజ్యాంగం సవరించి, 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎం దుకు చేర్చలేదని, లోక్సస భలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయని, ఇందుకు నిదర్శణం బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు ,నాయకులు, బీసీలు గుర్తించాలన్నారు.

## మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలించడంతో కూతురు అపార్ట్మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25....మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలించడంతో ఓ విద్యార్థిని అపార్ట్మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్య కు పాల్పడిన విషాద కర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ పోలీసుల కథనం ప్రకారం. హబ్సిగూడ కాకతీయ నగర్ లో నివాసముండే కే. సు కుమార్ రెడ్డి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు. ఈయన భార్యతో పాటు పెద్ద కూతురు కర్క సిరి వైష్ణవి(15), కుమారుడు వార్విన్ రెడ్డి ఉన్నారు. కాగా వైష్ణవి శ్రీ చైతన్య స్కూల్ హబ్సిగూడ బ్రాంచ్ లో పదవ తరగతి చదువుతున్నది. ఆమెకు మ్యాథ్స్ లో తక్కువ మార్కులు వచ్చాయి. దీనితో మంగళవారం సాయంత్రం తండ్రి ఆమెను మందలించి భవిష్యత్తు కోసం కష్టపడి చదవాలని ఆమెకు చెప్పాడు.దీనితో తీవ్ర మనోవేదనకు, ఒత్తిడికి గురైన ఆమె మంగళవారం తెల్లవారుజామున వారు ఉండే అపార్ట్ మెంట్ 4వ అంతస్తు టెర్రాస్ పై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఇది గమనించిన ఆమె తండ్రి సుకుమార్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాచకొండ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో విశేష అభిషేక మహోత్సవం

### లోక కళ్యాణార్థం ఆలయంలో ప్రత్యేక పూజలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాచకొండ లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మార్గశిర మాస సందర్భంగా లోక కళ్యాణార్థం విశేష అభిషేకార్చనలను ఘనంగా నిర్వహిం చారు, ఈ విశేష అభిషేక మహోత్సవంలో పాల్గొన్న రంగారెడ్డి, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా భక్తులు రామ నామ స్మరణతో భక్తులుఆధ్యాత్మిక అనుభూతిని పొందారు, ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ ప్రధానార్చకులు పగిడిమర్రి హరికృష్ణశర్మ స్వామివారి తీర్థప్రసాదాలను అందించి భక్తులను ఆశీర్వదించారు. సర్వేజనా: సుఖోనోభవంతు ..జై శ్రీరాం

# మహిళలని కోటీశ్వరులు చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి నవంబర్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- ప్రజా ప్రభుత్వంలో మహిళలను కోటీశ్వరులని చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవనంలో జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ... మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా వడ్డీ లేని రుణాలను అందించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు.మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు.

## ఎమ్మెల్యే సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానంలేదు ప్రజా సమస్యల పట్ల అవగాహనఅసలే లేదు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 25.

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్లలో పత్రికా విలేకరులతో మాట్లాడుచు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తాను తన కుటుంబ అవసరాలు తీర్చుకోగలిగానని హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించిప్రజలకు వివరించాలని అన్నారని కానీ కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన లేక ఆవేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారిఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కించపరుస్తున్నాడని రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా దొంగ పాస్పోర్టులు సృష్టించి అక్రమంగా ప్రజలను విదేశాలకు పంపి మోసగించినట్లు కాదని అన్నారు స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందని ఈ విషయంలో కూడా కనీస పరిజ్ఞానం లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శో చనీయమని అన్నారు కల్వకుంట సంజయ్ నిన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ఎకరానికి 90 పైసల చొప్పున పరిశ్రమలకోసం ఇస్తున్నాడని వారికి పరిశ్రమలు అవసరమనికానీ తెలంగాణలో 6000 రూపాయలకు ఇస్తున్నాడు అని సంజయ్ చెప్పాడని సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందోదీనిని బట్టే అర్థమవుతుందని గతంలో బాలానగర్ జీడిమెట్ల తదితర ప్రాంతాలు పారిశ్రామిక వాడలుగా ఉన్నాయని హైదరాబాద్ అభివృద్ధి చెంది విస్తరణ జరిగిన నేపథ్యంలో పారిశ్రామిక వాడల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కాలుష్య నియంత్రణ మండలి కానివ్వండి ఇతరత్రానిబంధన ల మేరకు ప్రభుత్వము ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశ్రామిక ప్రాంతాల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయడంలో భాగంగా పరిశ్రమల్ని తరలిస్తారని చెప్పారు సంజయ్ కి ఏ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడని జువ్వాడి కృష్ణారావు అన్నారుఎమ్మెల్యే సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందో ఆయన తనకు తానే చెప్పుకుంటున్నాడని అన్నారు మెట్టుపల్లి ఖాదీ ప్రతిష్టానికి సంబంధించిన భూములు జగిత్యాల జిల్లా పూడూరు గ్రామంలో దేశ స్వాతంత్ర పోరాట సమయంలో ఖాదీ బోర్డు కోసం కొనుగోలు చేసిన భూములు 10 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని నీ తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు కోటి రూపాయల పైచిలుకు కే మీ బంధువులకు అమ్మి వేశాడు అందులో ఎంత కమిషన్ తీసుకున్నారు అనేది జగమెరిగిన సత్యం దీనికి జవాబు చెప్పు సంజయ్ అని జవ్వాడి కృష్ణారావు అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట ప్రాంతంలో 100 కోట్లకు ఎకరం భూమి కానీ నేడు అదే కోకాపేటలో 170 కోట్లకు ఎకరం అమ్ముడుపోయిందని 100కోట్లకంటే 70కోట్లు ఎక్కువ వచ్చాయని దీన్ని కూడా విమర్శించిన సంజయ్ కి ఏమాత్రం అవగాహనా ఉందొ ప్రజలకు అర్థం అవుతుంది అని కృష్ణారావు అన్నారు ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం హైదరాబాదులో అభివృద్ధి చెందినట్టే కదా ఈ మాత్రం పరిజ్ఞానం లేకుండా ఆయన మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని జువ్వాడి కృష్ణారావు అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25 : చౌటుప్పల మండల కమిటీ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ మండల నాయకత్వం శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజలు అత్యధిక స్థానాలను గెలిపించాలని మండల ప్రజలను కోరుతున్నారు. గత 100 సంవత్సరాలు కలిగిన ఎర్ర జెండా చరిత్ర ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి ఐదు సంవత్సరాలు ఎంపీపీగా 25 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కు ఉన్నదని అమరజీవి కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోద అంజయ్య చింతల భూపాల్ రెడ్డి నాయకత్వం చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసిన కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోద్ద అంజయ్య చింతల భూపాల్ రెడ్డి స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కృష్ణారెడ్డి ప్రజలను కోరుతున్నారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్,బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్, పల్లె మధు కృష్ణ, పొట్ట శ్రీనివాస్, బోదాస్ వెంకటేష్,కొండే శ్రీశైలం, ఎల్లమల్ల సంజీవ,కొంతం సుశీల,చెరుకు లక్ష్మమ్మ,రోద్ద సోని,తదితరులు పాల్గొన్నారు..

## జల్పల్లిలో మురుగునీటి శుద్ధి కేంద్రానికి శంకుస్థాపన చేసిన..సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 25 : మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి మున్సిపాలిటీ %-% హుందాసాగర్ సమీపంలో 46 కోట్ల వ్యయంతో 23 ఎం ఎల్ డి (ఎస్.టి.పీ ) నిర్మాణ పనులకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు మొత్తం 31 (ఎస్.టి.పీ )లు మంజూరు కాగా అందులో మహేశ్వరం నియోజకవర్గానికి 151 కోట్ల నిధులతో తో నాలుగు (ఎస్.టి.పీ) లు ఆమోదం పొందినట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలు 2022లోనే సిద్ధమైనవని పేర్కొన్నారు.చెరువులు మురికి కూపాలుగా మారుతున్న నేపథ్యంలో, వాటిని మళ్లీ సస్యశ్యామలంగా మార్చేందుకుఎస్.టి.పీల ద్వారా శుద్ధిచేసిన నీటిని చెరువుల్లోకి మళ్లించే పనులు చేపడుతున్నామన్నారు. ఎస్.టి.పీలు పూర్తికావడంతో నియోజకవర్గ చెరువుల పునరుద్ధరణకు, పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. అంతేకాకుండా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ఉన్నటువంటి చెరువుల కూడా అతి త్వరలోనే ఇట్టి ఎస్.టి.పీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్బి అధికారులు సిజిఎం సుజాత, డీజీఎం రాజ్కుమార్, భానుచందర్, మేనేజర్ తదితరులు మరియు జల్పల్లి మున్సిపాలిటీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆదివాసి బిడ్డకు ఓయూ డాక్టరేట్ అవార్డు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25...అడవి బిడ్డ ఆదివాసీ విద్యార్థి ఉద్యమ నేత సాగబోయిన పాపారావుకు ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగ అధిపతి ప్రొఫెసర్ పి విష్ణుదేవ్ పర్యవేక్షణలో “ఉప ప్రణాళిక మరియు గిరిజన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏ భద్రాచలం యొక్క సామాజిక శాస్త్ర అధ్యయనం” అనే అంశంపై అధ్యయనం చేసిన పరిశోధన పత్రాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించిన సందర్భంగా డాక్టర్ సాగబోయిన పాపారావు మాట్లాడుతూ.... 100 సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ విభాగంలో మొట్టమొదటి ఆదివాసి పీహెచ్డీ అవార్డు అందుకోవడం పట్ల సోషియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆచార్యులు ప్రొఫెసర్ రామ్ షెఫర్డ్ భీనవేని, డాక్టర్ పరంధాములు, డాక్టర్ సోమేశ్వర్ అభినందనలు తెలిపారు. మారుమూల ఆదివాసి గూడెంలో నిరుపేద కుటుంబంలో జన్మించి పచ్చని అడవిలో వడి వడి అడుగులు వేస్తూ ఆకుల పై అక్షరాలు నేర్చుకుని ప్రాథమిక విద్య ప్రభుత్వ పాఠశాలలో హైస్కూలు విద్య ఆశ్రమ పాఠశాలలో పూర్తి చేసే క్రమంలో అనేక సమస్యలను సవాళ్లను అధిగమించేందుకు హైదరాబాద్ పట్టణానికి వచ్చి పార్ట్ టైం ఉద్యోగం పాల ప్యాకెట్లు డెలివరీ బాయ్, టెలిఫోన్ బూత్ లో పనిచేస్తూ వచ్చిన పాకెట్ మనీతో చదువులను కొనసాగిస్తూ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి ఉద్యమంలో అడుగుపెట్టి అధ్యయనం, పోరాటం అనే నినాదం నిరంతరం కొనసాగిస్తూ జర్నలిస్టుగా జర్నీ చేస్తూనే ఆదివాసిగా పుట్టినందుకు గిరిజనుల అభివృద్ధి అనే అంశంపై అధ్యయనం చేసి తొలి ఆదివాసి డాక్టరేట్ పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అక్షరాలు నేర్పిన ఆది గురువులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, మార్గం చూపిన స్నేహితులకు జీవితాంతం రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు.

# నేరేడు గోమ్ము మండలం లోబాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు

నేరేడు గోమ్ము నవంబర్ 25 వార్త మిర్రర్ :ఐసిడిఎస్ ప్రాజెక్టునేరేడు గొమ్ము ఆధ్వర్యంలో ఎంపీడీవో అధ్యక్షతన మండల బాలల పరిర క్షణ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమం బాల్యవివాహాలు, బాలల అక్రమ దత్తత, మాదకద్రవ్యాల వినియోగం బాలలపై లైంగిక వేధింపులు వంటి బాలల సమస్యలను అధిగమించుటకై మండల స్థాయి లలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ.. ఎక్కడైనా బాల్యవివాహాలు, అక్రమ దత్తత వంటి సమ స్యలు వచ్చినప్పుడు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియపరిచారు.తాసిల్దార్ ఉమాదేవి మా ట్లాడుతూ.. కుటుంబ పరిస్థితుల కారణంగా చదువు మానేసి అవకాశం ఉన్న బాలలు బాల్యవివాహాలు జరిగే ఆస్కారం ఉన్నకుటుం బాలపై ప్రత్యేకంగా పెట్టాలని తెలియపరిచారు ఎంపీడీవో సన్నీ అబ్రహం మాట్లాడుతూ.. బాలల హక్కు లకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. గ్రామాన్ని బాలుల స్నేహపూ ర్వక గ్రామంగా మార్చేందుకు కృషి చేయాలి. ప్రతి గ్రామ సభలో పిల్లల గురించి చర్చించేలా చూడాలి అని తెలియజేశారు. ఎంఈఓ బ్రహ్మాచారి మాట్లాడుతూ ఆరేండ్లకు పైబడిన బా లలందరూ బడికి వెళ్లేలా చూడాలని, బడి మాని వేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చే ర్పించాలని, పిల్లలు ఇంటి పనులు వ్యవసాయ పనులు సహా ఎటువంటి పనులు వెళ్లకుండా చూడాలని తెలియపరిచారు,జిల్లా బాలల పరిరక్షణ విభాగం అంజలి%డ% రమణి బాలలపై లైంగిక వేధింపులు బాలల హక్కుల ఉల్లంఘటనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్



1098పోలీస్ హెల్ప్ లైన్ 100కు ఫోన్ చేయాల్సిందిగా తెలియపరిచారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ మౌనిక మాట్లా డుతూ అక్రమ రవాణా, బాల్యవివాహాలు శిశు విక్రయాలు జరిగితే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. తీసుకోవడం వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లు శోభ మేరీ స్కూల్ టీచర్లు, బాల బాలికలు పాల్గొన్నారు.

# ఘనంగా ఏలెన్ లోవెన్ వార్కంటిన్ 138 వ వార్షికోత్సవం వేడుకలు

**1918 వ సంవత్సరంలో ఎంబి హైస్కూల్ ప్రారంభం**

**ఉన్నతమైన స్థానంలో ఎంపీ హై స్కూల్ పూర్వ విద్యార్థులు**

**ప్రత్యేక స్మరిస్తూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్:వెనుకబడ్డ ప్రాంతం గిరిజనులు నేనున్నా అంటూ పేద విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప మహోన్నత ఆదర్శమూర్తి... వారి సేవలను స్మరించుకుంటూ దేవరకొండ పట్టణంలో స్థానిక ఎంబీజాన్ చర్చిలో ఏలెన్ లోవెన్ వార్కంటిన్ 138 వార్షికోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగాపలువురు వ్యక్తలు మాట్లాడుతూదేవరకొండ ప్రాంతంలో 1918 వ సంవత్సరంలో ఎంబి హై స్కూల్ ను ప్రారంభించి ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా విద్యను అందించడంలో ఆమె కీలకపాత్ర పోషించారు అని కొనియాడారు.ఆమె ప్రారంభించిన ఎంబి హై స్కూల్ విద్యను అభ్యసించిన వారు గొప్ప ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని వారిలో మన దేవరకొండ ప్రాంతానికి చెందిన ప్రస్తుత శాసనసభ్యులు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వారు సతీమణి జ్యోతి లు ఇదే పాఠశాలలో విద్యనభ్యసించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఐఏఎస్ ఏఎస్ డాక్టర్లు ఇంజనీర్లు మంచి ఉన్నతమైన స్థానాలలో ఉండి స్థిరపడ్డారని వారు తెలిపారు. అంతేకాకుండా దేవరకొండ పట్టణంలో పరిసర ప్రాంతాలకు ఎంబి హై స్కూల్ అంటే అందరికీ సుపరిచితమే కాకుండా దానికి ఒక గొప్ప చరిత్ర కలిగిన పాఠశాలగా ఇప్పటికీ దేవరకొండ చరిత్ర లో ప్రత్యేకమైన స్థానాన్ని చూరగొన్నది. అంతేకాకుండా ప్రతి ఏటా ఆమె జ్ఞాపకార్థంగా




పూర్వ విద్యార్థుల సమ్మేళనం తో పాటు వారి జ్ఞాపకార్థంగా కూడా ఇలాంటి వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రెవరెండ్ పీజే జేన్స్, వైస్ చైర్మన్ డి.ఎస్ స్టీవెన్ సన్స్ సెక్రెటరీ ఐడి సోలె మెన్ రాజు అసిస్టెంట్ సెక్రటరీ పాస్టర్ ఎండి సామ్సన్ ట్రెజరర్ ఎస్ డి జాన్ వ్యాకోపదేశం రెవరెండ్ కే వేణు పాస్టర్ ప్రత్యేక అతిథులు జాన్ దయాకర్ ఎస్ జె పీటర్ గంధం క్లీనిం విక్టోరియా కోనేరు ప్రభు ప్రసాద్ ప్రసన్నకుమార్ జాన్సన్ లయన్ డాక్టర్ పిజె సామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# గర్ల్స్ కన్వేక్షన్ కు తరలి వెళ్లిన ఎస్ఎఫ్ఐ మహిళ నాయకత్వం

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా గర్ల్స్ కన్వేక్షన్ స్థానిక యుటిఎఫ్ భవనంలో జరుగుతున్న జిల్లా కన్వెన్షన్ ఈ కన్వేక్షన్ కి దేవరకొండ నియోజకవర్గం తరలి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ... దేశంలో గని రాష్ట్రంలో గాని విద్యార్థినిలపై మరియు మహిళలపై హత్యలు అగైత్యాలు లైంగిక వేధింపులు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని ఆడవారు వంటింటి కుందేలు కాదని సమాజంలో సగభాగంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తూ మగవారితో సమానంగా ఎంతో పనిచేస్తున్న నేటికీ సమాజం ఆడవారిని బానిసల్లాగా చూడటం దుర్మార్గమన్నారు.ఈ సమాజంలో మహిళలపై జరిగే దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులపై జరిగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వెన్షన్ భవిష్యత్ ప్రయోజనాలు పొందించుకోవడం కోసం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు అధ్యయనం పోరాటంతో ముందుకు సాగాలని ఎంతోమంది విద్యార్థుల త్యాగ పోరాటం ఫలితంగా నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీ నాయకులకు చుట్టాలుగా మారాయి తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదిగవచ్చని సమాజంలో విద్యార్థులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు తగ్గుతాయని



అన్నారు. ముఖ్యంగా పోలీసు వారు షీటీమ్ లను అన్నీ జూనియర్ కళాశాలలో గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు లాంటి పెట్టి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని కోరారు.సమాజంలో ఆడపిల్లలనే పుట్టనిద్దాం బ్రతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం అనే కాన్సెప్ట్ తో ప్రభుత్వాలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జి. అంజలి, నందిని,కే. అంజలి, స్పందన, చందు, పూజ, కీర్తన,శ్రావణి,అశ్విని,స్వాతి, మాదవి, నర్మద, నాగేశ్వారీ, తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ :

నేరేడుగొమ్ము మండల కేంద్రం, ఇంద్రావత్ తండా,చందంపేట మండలంలోని గాగిళ్లపురం, చింతపల్లి మండలంలోని నెల్వల పల్లి అనాజీపూర్ గ్రామాల డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో “డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ” చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి గృహం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.చింతపల్లి మండలంలోని నెల్వల పల్లి గ్రామంలో 20 డబుల్ బెడ్ రూం చింతపల్లి మండలంలోని అనాజీపూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూం.నేరేడుగొమ్ము మండల కేంద్రం ఇంద్రావత్ తండా కు 45 డబుల్ బెడ్ రూం.చందంపేట మండలంలోని గాగిళ్ల పూర్ గ్రామానికి 25 డబుల్ బెడ్ రూం.పేదల సొంతింటి కలను నెరవేర్చి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం ‘ఇందిరమ్మ ఇళ్ల పథకం’ అమలు చేసిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజకవర్గానికి ప్రతి ఏట 3,500 ఇండ్ల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఎమ్మెల్యే తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి



చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి, పిడి రాజ్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల తహసీల్దార్ లు ,ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజక వర్గ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూను క్లోజ్డ్ క్యాంపస్‌గా చేయాలి: ఎన్ఎస్‌యూ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25... ఉస్మానియా యూనివర్సిటీని క్లోజ్డ్ క్యాంపస్ చేయాలని ఎన్ ఎస్ యుఐ సంఘం నాయకులు మేడ శ్రీను విజ్ఞప్తి చేశారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నేతలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, విద్యా ప్రమాణాలు తగ్గకుండా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ గా చేయాలని అన్నారు. 24 గంటలు యూనివర్సిటీ గేట్లు మూసి అనుమతి ఉన్నవారికే మాత్రమే ప్రవేశం కల్పించాలన్నారు. వర్సిటీలో అడ్మిషన్ లేని వ్యక్తులు నిర్వహిస్తున్న సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఇతర కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకూడదని, నిబంధనలు ఉల్లంఘించి కార్యక్రమాలు నిర్వహిస్తే వర్సిటీ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. యూనివర్సిటీ ప్రమాణాలు తగ్గకుండా వర్సిటీ పరిసర ప్రాంతాల్లో సిగరెట్, పాన్, గుట్కా మద్యపానం అమ్మకాలను పూర్తిగా నిషేధించాలన్నారూ. వర్సిటీలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేకంగా స్టేషనరీ ఏర్పాటు చేసి బుక్స్, ఇతరత్రా విద్యారంగానికి సంబంధించిన వస్తువులు అందుబాటులోకి తీసుకురావాలి. వర్సిటీ అకాడమిక్ సెలవుల రోజుల్లో విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. బయటి వ్యక్తులు పాల్పడే అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను కోరారు. యూనివర్సిటీ క్లోజ్డ్ క్యాంపస్ కోసం ఎన్ ఎస్ వి ఐ విడుదల వారీగా ఉద్యమం చేపడుతుందని తెలిపారు. క్లోజర్ క్యాంపస్ కోసం విద్యార్థులు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్




యూ ఐ నాయకులు మోహన్ కుమార్ బట్టపోతుల, నిత్య రెడ్డి,అభిలాష్,భూక్యా అనిల్ కుమార్, ఓం ప్రకాష్, అజయ్, పూర్ణచంద్ర యాదవ్.



## తార్నాక లో ఘనంగా బండ చంద్రా రెడ్డి బర్త్ డే వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 25...భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బండ చంద్రా రెడ్డి పుట్టినరోజు వేడుకలను తార్నాకలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన బండ చంద్రా రెడ్డి జన్మదిన వేడుకల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కందాడి నాగేశ్వర్ రెడ్డి, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ సందీప్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పోచయ్య యాదవ్, వేణు యాదవ్, సుబ్బారావు, టెంపుల్ సాయి, మనీ గౌడ్, చింటూ, చింతల్ శ్యామ్, ఫణి షామ్ ,తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, బండ శివారెడ్డి, రాజకుమార్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



చందంపేట నవంబర్ 25 వార్త మిర్రర్ : భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని చందంపేట మండల అధ్యక్షులు నాగిళ్ల వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26 న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రతి గ్రామంలో రాజ్యాంగం పై అవగాహన కల్పించాలని అలాంటి మహోన్నతమైన వ్యక్తిని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాలని వారన్నారు. రాజ్యాంగ నిర్మాణం కోసం అహర్నిశలు కృషిచేసిన అంబేద్కర్ సేవలు మరువలేనివని వారిని వారి ఆశయాలను సాధించే దిశగా మరింత ముందుకెళ్లాలని ఆయన అన్నారు. ఎన్నో అవమానాలను చదువుకొని రాజ్యాంగ రచన కోసం ఎన్నో అవమానాలను అసమాన తలను ఎదుర్కొని భారతదేశానికి గర్వకారణంగా భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్కడుగా నిలిచారని వారు తెలిపారు.



## పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ నీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన ఎక్సైజ్ సిబ్బంది...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శుభసందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీ. ఐ.లక్ష్మణ్ గౌడ్ , మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... శేరిలింగంపల్లి నియోజకవర్గపరిధిలో కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు చేసిన శు భసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని,మాధకద్రవ్యాల ను అరికట్టడి చేసే దిశగా ఎక్సైజ్ శాఖ ను మరింత బలోపేతం చేస్తున్నామని, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్ తో పాటుగా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఆదాయం కాదు ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం అందించడానికి కృషి చేస్తున్నాం అని, డ్రగ్స్ ను అరికట్టాలని , ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజల బాగు కోసం నిరంతరం కృషి చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.

# డిసెంబర్ లో పంచాయతీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల కమిషన్




దేవరకొండ నవంబర్ 25 వార్త మిర్రర్ :సర్పంచ్?ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు పేర్కొంది. మొదటి విడత పోలింగ్ వచ్చేనెల?11న, రెండో విడత 14న, మూడో విడత 17న జరుగనుంది. ఓటింగ్?జరిగిన రోజునే ఓట్లను లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. షెడ్యూల్ రావడంతో ఇవాళ్టి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. 31 జిల్లాల్లోని 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లు సైతం ఖరారు అయ్యాయి. కాగా, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి చేరిన నాయకులకు కండువా కప్పి ఆహ్వానించిన...ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 25 : చౌటుప్పల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బీసీ నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల కొరకు చేస్తున్న పోరాటానికి మద్దతుగా పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై హైదరాబాద్ కార్యాలయంలో మంగళవారం రోజున జిల్లా నాయకులు గట్టు మొగలయ్య ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న సమక్షంలో టిఆర్పి పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోయే సర్పంచ్ ఎన్నికలలో బీసీల నుండి యువత ఎక్కువగా మన పార్టీ నుండి పోటీ చేసి బీసీల రాజ్యాధికారానికి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మురళి ముదిరాజ్, పార్టీలో చేరిన మండల నాయకులు కద్దాల యాదగిరి రజక, ఆరూరి శివ, ఉడుగు మహేష్, దండుగుల రామకృష్ణ, ఎర్ర రాజు యాదవ్, బాలగోని శివ గౌడ్ వివిధ గ్రామాల బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.